# స్మృతి

## (కవిత)

యాడికిబోయింది సిరిమల్లి పూవంటి సిన్నారావు ని, బోసి ముగము?

ఏ నింగికెగసింది గరికిపాటంటి సిన్నారావుని, సమత్కారము?

అరుగుమీన కూర్సుని, గటునిటు బోవు వార్ని పలుకరించెటోడి గొంతులోని,మకరందము?

ఆడు మరుగునైనా ఎత్తిపొడలేదేనాడు ఎదుటిమడిసిలోని,మలినము!

యాడే?  నిన్న పొద్దుమాలే నన్ను పలుకరించిన,గసుమంటి సిన్నారావు గిప్పుడేడే?

సిన్నా.. రా! సిన్నా..రా! నని, ఎలుగెత్తింత పిలిసినా రాడేటే!

ఆడు కూర్సున్న అరుగునొంటర్ని సేసేసి,మమ్ముల్నొగ్గేసి, ఏ మసిపూసుకుండే?

మిమ్మందర్ని ఏం మాయజేసిండే,ఏ మారేడుకాయజేసిండే?

నిన్నొదిలెళ్ళిన సిన్నారావులు ఇక రావు రావు అని మీ కాకులెంత గీపెట్టి జెప్తున్న

ఇప్పొద్దు సెప్తున్న ఇనుకొని సెప్పాడికి! ఏ దివికేగున్నడో గాని,గాడో ఇసయం మరసిండని

ఆడు తచ్చాడిన నేల,కచ్చాడిన వాగు,రచ్చాడిన కొమ్మ నాకొఅక్కై అదిలేసి పోయిండని!

నిఖార్సైన మడిసంటే ఆడేనన్న భావనెప్పటికీ, నాలోనే పదిలమని! నన్ను గెలిసేసిండని!!

వరప్రసాద్

9533114111